# ప్రజాజ్యోతి ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
గురువారం | 12 | జూన్ | 2025 | పేజీలు: 8


## మోడీ ప్రభుత్వ విజయాలను
# ప్రజల్లో తీసుకెళ్లాలి

ప్రతి గ్రామంలో మొక్కలు నాటాలి బిజెపి రాష్ట్ర నేత కొయ్యల ఏమాజి పిలుపు



2

# 11 ఏళ్లుగా దేశంలో సుపరిపాలన

- ప్రపంచంలోనే దేశం అగ్రగామి గా
- నరేంద్ర మోడీ నాయకత్వం ప్రపంచం మెచ్చుకుంటుంది
- ప్రపంచంలో పాక్ ను దోషి గా నిలబెట్టి ఏకాకిగా చేసింది భా రత్ ఘనతే
- 370 ఆర్టికల్ రద్దు తో జమ్మూ కాశ్మీర్ లో ప్రశాంతత
- పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందడం వల్ల ఓర్వలేక పాక్ దు చర్యలు
- నరేంద్ర మోడీ రియాక్షన్ పాక్ ఊహించలేదు
- ప్రపంచాన్ని గడగడలాడించిన కోవిడ్ ను రెండు నెలల్లో అం తం భారత దేశం ఘనత
- ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 11, (ప్రజా జ్యోతి)**భారత దేశంలో నరేంద్ర మోడీ దేశ ప్రధానిగా 11 ఏళ్లు గా సు స్థిర పాలన అందించడం జరి గిందని, అది నరేంద్ర మోడీ ప్ర ధానిగా సాధ్యమైందని, నేడు భారతదేశం ప్రపంచం లోనే నెం బర్ వన్ గా నిలిచిందని, ప్ర పంచం మొత్తం నరేంద్ర మోడీ పాలనను మెచ్చుకుంటుందని అదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గోడం నగేష్ స్పష్టం చేశారు. దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాల న సందర్భంగా బుధవారం స్థా నిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 11 ఏళ్లుగా దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని పేర్కొన్నారు. దేశం అగ్రగామిగా నిలవాలన్న లక్ష్యంతోనే నరేంద్ర మోడీ పాలన సాగుతుందని ఆయన అన్నారు. 11 ఏళ్ల కా లంలో అనేక అభివృద్ధి, సంక్షే మ కార్యక్రమాలను ప్రవేశపెట్టి దేశాన్ని అగ్రగామిగా నిలిపార ని, అభివృద్ధికి ఆటంకిగా మా రిన తీవ్రవాదాన్ని పూర్తిగా రూ పుమాపే దిశగా ముందుకు దూసుకెళ్తుందని, కొన్ని మింగుడు పడని దేశాలు భారత దేశంలో దృశ్చర్యలకు పాల్పడుతున్నాయని అందులో భాగంగా కాశ్మీర్లో ఉన్న 370 ఆర్టికల్ ను రద్దుచేసి పర్యాటక కేంద్రాన్ని తీర్చిదిద్దుతున్న నేపథ్యంలో ప్రపంచంలోని అనేక



దేశాల నుండి పర్యాటకుల తాకిడి విపరీతంగా పెరిగిన దృష్ట్యా పక్కనే ఉన్న పాకిస్తాన్ దీనిని ఓర్వలేక తీవ్రవాదులను పెంచి పోషిస్తూ భారతీయులపై ఉసిగొలుపుతోందని అయినప్పటికీ భారతదేశం భద్రమోడి నాయకత్వంలో గట్టి ఎదురు దెబ్బ కొట్టి తమ సత్తా చాటిందని అన్నారు. నరేంద్ర మోడీ రియాక్షన్ ను పాకిస్తాన్ ఊహించ లేక పోయిందని అ న్నారు. పాకిస్తాన్ కోలుకోకుం డా నరేంద్ర మోడీ సూచనలు, సలహాలు మేరకు ఎదురుదాడి చేసి పార్కు కుట్రలను తిప్పి కొ ట్టిన ఘనత మన సైనికులకే ద క్కిందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఒకే రాజ్యాంగం ఉండాలనే సంకల్పంతో నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం 370 ఆర్టికల్ ను ర ద్దు చేసిందని, దీనివల్ల జమ్మూ కాశ్మీర్ లో ప్రశాంతత నెలకొని అభివృద్ధి పథంలో పయనిం చిందని అన్నారు. దేశంలో మ త విద్వేషాలు, అల్లర్లు సృ ష్టిం చి దేశాన్ని ఆస్థిరపరచాలన్న కుట్రతో తీవ్రవాదులతో చేతు లు కలిపి జమ్ము కాశ్మీర్ లో భా ర తీయులను, హిందువులను మతం అడిగి మరీ కాల్చిచం పించిందని, దీనికి నరేంద్ర మో డీ నాయకత్వంలో బారత సైన్యం ..మిగతా 2లో

## భూభారతి చట్టం అమలుతో
# భూ సమస్యల పరిష్కారం

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలి

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



2



# విత్తై సమయ మొచ్చే...!

తొలకరి జల్లులు కురిసే

వ్యవసాయ పనుల్లో రైతుల బిజీ

2

# భూభారతి చట్టం అమలుతో భూ సమస్యల పరిష్కారం

**నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 11 (ప్రజా జ్యోతి)** భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం దిలావర్‌పూర్ మండలంలోని సాంగ్వి గ్రామంలో నిర్వహించిన భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి భూ సమస్యలు తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. అవసరమైతే అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు.పునరావాస గ్రామమైన సాంగ్వికి రెవెన్యూ మ్యాప్ అందుబాటులో లేకపోవడంతో గ్రామస్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, త్వరితగతిన మ్యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. భూభారతి సదస్సులను పూర్తిస్థాయిలో వినియోగించుకొని తమ భూ సమస్యలపై దరఖాస్తులు సమర్పించుకోవాలని ప్రజలకు కలెక్టర్ సూచించారు.అనంతరం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. విద్యార్థుల సంఖ్య, తరగతి గదులు, యూనిఫామ్, పాఠ్యపుస్తకాల పంపిణీ తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందిస్తున్నందున విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఆ తరువాత అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. చిన్నారులు పూలమొక్కలతో కలెక్టర్‌కు స్వాగతం పలికారు. ప్రతి అంగన్వాడీలో ఆకర్షణీయమైన పెయింటింగ్స్, బొమ్మలు, సరైన విద్యా వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బ్లాక్ బోర్డుపై చిన్నారులతో ఆంగ్ల అక్షరాలు చదివించారు. పిల్లల నైపుణ్యాలను ప్రశంసించారు. మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలన్నారు. కలెక్టర్ స్వయంగా చిన్నారులకు ఎగ్ బిర్యానీ వడ్డించారు. తల్లిదండ్రులతో మాట్లాడుతూ అంగన్వాడీల్లో పిల్లల ఆరోగ్యం, అభివృద్ధి కోసం నాణ్యమైన ఆహారం అందుతున్నదని, తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని సూచించారు.అనంతరం బడిబాట కార్యక్రమంలో కలెక్టర్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో కలిసి ర్యాలీని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, డీఈఓ పి. రామారావు, తహసిల్దార్ ఎజాజ్, ఎంపీడీఓ అరుణ, రెవెన్యూ, విద్యాశాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విత్తై సమయ మొచ్చే!

## తొలకరి జల్లులు కురిసే

## వ్యవసాయ పనుల్లో రైతుల బిజీ

**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి జూన్ 11** ఖరీఫ్ కోసం కర్షక కార్మికులు సిద్ధం వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి తొలకరి వాన కురవడంతో రైతులు బుధవారం ఉదయం నుంచి వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు ఉమ్మడి కుటుంబాల విచ్చిన్నం చిన్న కమతాల సమస్య ప్రధానంగా వ్యవసాయ రంగాన్ని పట్టిపీడిస్తున్నది. ఆధునిక టెక్నాలజీకి అవరోధంగా నిలుస్తున్నది. మృగశిర కార్తె పూర్ణిమ పంటల పనులు ప్రారంభం ఏరువాక.ఎద్దు అరక యాటకుకట్టి గట్టి పప్పు ఆవకాయ కారం సద్ది మూట కట్టుకొని భుజాన సంకన తగులేసుకొనిఆ పచ్చని ప్రకృతి ఒడిలో జొన్న రొట్టె ఎల్లిపాయ కారం కలుపుకొని పరమాన్నముగా ఆరగిస్తూ అలసి సొలసి గెట్టు పై గమ్మత్తుగా సేద్యంలో సేద తీరుతూ. భూతల్లిని పచ్చని పంటలతో పందిరిగా పరచాలనే పల్లె పల్లె. పత్తి మొక్కజొన్న. సోయా చిక్కుడు. విత్తనాలు నాటుతున్న అన్నదాతలకు అభినందనం హాలి కుడా.అన్నం సృష్టించడానికి సాగుతున్నవ సాహెూ అన్నం పెట్టే ఓ అన్నదాతనల్లని నేలను సైతం పచ్చని పంటలు అనే అందమైన అలంకరణతో ధరణి మాత దరహాసముతో దన్నుతూ నిలిచే రైతన్న ప్రపంచంలో భారతదేశం వ్యవసాయకంగా వెలిగిపోవాలి. జై కిసాన్ జయహెూ అన్నదాత.



# నూతన మంత్రి గడ్డం వివేక్‌ను కలిసిన నిర్మల్ జిల్లా కాంగ్రెస్ నాయకులు

**లక్ష్మణ చాంద, జూన్ 11 (ప్రజా జ్యోతి)** ఇటీవల నూతన మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ ను బుధవారం రోజున నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు తో పాటు నిర్మల్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ బీమ్ రెడ్డి, వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, కాల్వ టెంపుల్ చైర్మన్ అంగూరి మహేందర్, ఆత్మ చైర్మన్ శ్రీహరి, మాజీ ఎంపీటీసీలు పడాల శ్రీనివాస్, లింగన్న,లు మర్యాద పూర్వకంగా నూతన మంత్రి గడ్డం వివేక్ ను వారి నివాసంలో కలిసి మంత్రికి పుష్పగుచ్ఛాన్ని అందించి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# మోడీ ప్రభుత్వ విజయాలను ప్రజల్లో తీసుకెళ్లాలి

## ప్రతి గ్రామంలో మొక్కలు నాటాలి

## బిజెపి రాష్ట్ర నేత కొయ్యల ఏమాజి పిలుపు



**బెల్లంపల్లి, జూన్ 11(ప్రజాజ్యోతి)** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలనలో సాధించిన విజయాలను ప్రజల్లో తీసుకెళ్లాలి అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ జడ్పిటిసి కొయ్యల ఏమాజి పిలుపు ఇచ్చారు. ఈ కన్నెపల్లి మండలంలోని మాడవెల్లి గ్రామంలో బిజెపి మండల కార్యవర్గ సమావేశం నూతనంగా అధ్యక్షులుగా ఎన్నికైన మైధం ఆశన్న అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ 11 సంవత్సరాల పాలనలో దేశం అనేక విజయాలు సాధించిందని అన్నారు. భారతీయులకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చారని తెలిపారు. రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని 34 వేల కోట్ల రూపాయలు మంజూరు చేసి ఎరువుల కొరత లేకుండా చేశారని తెలిపారు. బిజెపి ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల్లో తీసుకెళ్లాలి అని తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భం నుండి స్వాతంత్ర్య దినోత్సవం వరకు ప్రతి గ్రామంలో మొక్కలు నాటాలని అన్నారు. ప్రతి బిజెపి కార్యకర్తలు 11 మొక్కల చొప్పున నాటాలని అన్నారు. మడవెల్లిలో కొయ్యల ఏమాజి మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మైదా%శీ% ఆశన్న, జిల్లా కార్యదర్శి గోవర్ధన్, సీనియర్ నాయకులు కేశవరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ సంతోష్ కుమార్, మాజీ మండల అధ్యక్షులు బేర రామయ్య యాదవ్, మాజీ సర్పంచ్ రాజయ్య, శనిగరపు శ్రావణ్ కుమార్, అరవింద్, పోషం, సాయి పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి వ్యవసాయ క్షేత్రానికి దారి అవసరమే

## అసెంబ్లీలో ప్రస్తానించినందు వల్లే ప్రతీ పొలంకు దారి

## ఎడ్ల బండి ఎక్కి..... అరక దు న్ని.....

## పొలం బాట పనులను పరిశీ లించిన ఎమ్మెల్యే పాయల శం కర్



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 11, (ప్రజా జ్యోతి)** వ్యవసాయ పొలం పనులకు వెళ్లిన రైతులకు అనేక ఇబ్బందులు ఎదురయ్యేయని ఇబ్బందులు ఎదురయ్యేవని ముఖ్యంగా రహదారి లేక ఎరువు బస్తాలు విత్తనాల బస్తాలు నెత్తిన పెట్టుకొని బుర దలో కాలినడకన అనేక ఇబ్బం దులు పడుతూ వెళ్లేవారని ఇది గ్రహించి రైతు సమస్యలను రహదారి సమస్యను తాను అసెంబ్లీలో ప్రాస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని దీనికి స్పందించిన ప్రభుత్వం ప్రతి వ్యవసాయ క్షేత్రానికి దారి అవ సరమే నంటూ ఉత్తర్వులు జా రీ చేసింది అని అన్నారు. బుధ వారం ఆదిలాబాద్ మండలం లోని యాపల్ గూడా గ్రామం లో పొలంబాట పనులను ఎ మ్మెల్యే పరిశీలించారు. రోడ్లు సరిగ్గా లేని కారణంగా వర్షా కా లం పూర్తిగా బురద ల్లో తమ తమ చేల్లల్లోకి పోవాలంటే నె త్తిపై ఎరువులు పెట్టుకొని పోతే గాని చేనులోకి వెళ్లి వ్యవ సా యం చేసే పరిస్థితి లేదని, అది లాబాద్ ఎమ్మెల్యే పాయల్ శం కర్ అన్నారు. పొలంబాట కార్యక్రమంలో యాపల్ గూడా గ్రా మంలో బుధవారం ఆదిలాబా ద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొన్నారు. ముందుగా ఎడ్ల బండి ఎక్కి నడిపారు. అనం తరం అరకదున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ గత శాసనసభ సమా వేశాల్లో రైతులు పడుతున్న టువంటి కష్టాన్ని, ఇబ్బందు లను ప్రభుత్వం ఆలోచించాల ని సీఎం రేవంత్ రెడ్డికి విన్న వించడం జరిగిందన్నారు. రై తులు పండించిన పంటను నే రుగా తన చేను నుంచి మార్కె ట్ కు తరలించే పరిస్థితి రావా లన్నారు. ఆ చేను వరకు రోడ్డు సౌకర్యం ఉంటేనే అది సాధ్యం అవుతుందని అన్నారు. మా ర్కెట్లోని నాలుగు బస్తాలు వే సుకొని ఆ బస్తాలు నేరుగా రై తు పొలం దగ్గరికి వెళ్ళేటట్టు రోడ్డు సౌకర్యం ఉండాలన్నారు. వర్షాకాలంలో ఒక్కొక్కసారి బు రదలో ఎడ్ల బండి దిగిపోయి ఉండి ఉంటే బయటకు వెళ్లే ప రిస్థితి ఉండది అన్నారు. ఆ ర క మైన బాధ నుంచి విముక్తి కలగాలనే పొలం బాట కార్య క్రమాన్ని ప్రభుత్వం చేపట్టింద న్నారు. ఆదిలాబాద్ రైతుల తరఫున, రాష్ట్ర రైతుల తరఫు న దేశ ప్రధాని నరేంద్ర మోడీ ని తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి సీతక్కకి, కలెక్టర్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఆది లాబాద్ నియోజకవర్గానికి ఉ పయోగపడే విధంగా ప్రస్తావిం చినందుకే రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేసినం దుకు శాసన సభ్యునిగా సంతో షపడుతున్నానన్నారు. కూలీ లు చేల్లో పనికి రావాలన్నా నా లుగైదు కిలోమీటర్ లు నడు చుకుంటూ పోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఆటోలు చేనుల కు వస్తేనే గాని కూలీలు పనికి వచ్చే పరిస్థితి లేదన్నారు. ని ధులు లేక ప్రభుత్వం ఇబ్బం దులలో ఉందన్నారు. కేంద్ర ప్ర భుత్వం సహకారం ఇవ్వండి, రాష్ట్ర ప్రభుత్వం కూడా స హా యం చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తావించారన్నారు. మ నందరికీ అన్నం పెట్టే రైతన్న బాధను మనమందరం సా ను కూల దృక్పథంతో అర్థం చేసుకోవాలన్నారు. గ్రామాలకు రో డ్లు ఎంత అవసరమో అంతే పంట పొలాలకు వెళ్లేందుకు రో డ్డు సౌకర్యం అవసరమన్నా రు. ఈ కార్యక్రమంలో అధికా రులు, మండల నాయకులు సంతోష్, లింగు పటేల్, బొచ్చ న్న ఉమేష్, నరేష్, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 11 ఏళ్లుగా దేశంలో సుపరిపాలన

మొదటి పేజీ తరువాయి...

ప్రతీ కారచర్యతో తగిన గుణపాఠం చెప్పిందని అన్నారు. ప్రపంచంలో పాక్ ను ఏకా కిగా చేసి, దోషి గా నిలబెట్టి ఒకే లక్ష్యంతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రపంచ దేశా ల కు పాక్ చేసిన కుట్రలు వివరించి దోషి గా నిలబెట్టి ఏకాకిగా చేసిందని అన్నారు. నరేంద్ర మోడీ ప్రధాని గా ప్రతి సామా న్యునికి విమాన యానం చేరు వ చేయాలనే లక్ష్యంతో దేశం లో అనేక ఏయిర్ పోర్టులు, రై ల్వే మార్గాలు నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని, ప్రతి ప్రాంతా నికి రైలు మార్గం ఏర్పాటు చేసి రైలు ప్రయాణం సుగమంచేసిం దని, అన్ని ప్రాంతాలకు రైలు మార్గం, విమానయానం అందు బాటులోకి తెచ్చేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు జరుగు తున్నాయని అన్నారు. భారత దేశంలో కరోనా కోవిడ్ తో ప్ర పంచం వ్యాప్తంగా అల్లకల్లోలం జరుగు తు న్న సందర్భంలో ప్రత్యేక వ్యా క్సిన్ తయారు చేయించి ప్రపంచానికి ఆద ర్శంగా భారత దేశం నిలిచింద ని, అతితక్కు వ కాలంలోనే దేశంలో కోవిడ్ ను అంతం చేసి న ఘనత మన కేంద్ర ప్రభుత్వా నికే దక్కిందని అన్నారు. సకా లంలో యుద్ధ ప్రాతిపదికన స్పందించకపోతే భారతదేశం పూర్తిగా కోవిడ్ తో అల్లకల్లోలం జరిగేదని అన్నారు. భారత దేశంలో కోవిడ్ వ్యాక్సిన్ పరి శ్రమను నెలకొల్పి, వ్యాక్సిన్ ఇక్కడే తయారు చేసి ఇతర దేశాలకు ఎగుమతి చేసి ప్రపంచంలో అనేక దేశాలలో ప్రాణా లు కాపాడిన ఏకైక దేశంగా భారతదేశం నిలిచిందని అన్నా రు. దేశంలో ఇంకా అనేక అభి వృద్ధి సంక్షేమ పథకాలు నిలిచిపోయి ఉన్నాయని వాటన్ని టిని త్వరలోనే పూర్తి చేసేందు కు యుద్ధ ప్రాతిపదికన చర్య లు జరుగుతున్నాయని అన్నా రు. ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా తీర్చిదిద్దే లక్ష్యంతో న రేంద్ర మోడీ ముందుకు వె ళ్తు న్నారని అన్నారు. ప్రజలు బిజెపికి సహకరించి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని మరింత బలపరచాలని నరేంద్ర మోడీకి దేశం పురోగతికి మరింత సహకరించాలని ఆయన కోరా రు.ఈ సమావేశంలో రాష్ట్ర అ ధికార ప్రతి నిధి విట్టల్, జిల్లా బిజెపి అధ్యక్షుడు బ్రహ్మానం దం, మాజీ జెడ్పిటిసి సభ్యుడు రాజు, టెలికం డైరెక్టర్ కృష్ణ కు మార్ తదితరులు పాల్గొన్నా రు.

# పంజాబ్ నేషనల్ బ్యాంకుతో కోటి 25 లక్షల రూపాయల ప్రమాద బీమా ఒప్పందం

**ఒక చారిత్రక ఘట్టం, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్**

**తొలిసారిగా సింగరేణి ఉద్యోగులకు అతి పెద్ద శాలరీ అకౌంట్ ప్యాకేజ్ అమలు**

**పంజాబ్ నేషనల్ బ్యాంక్ సీఈఓ అండ్ ఎండీ అశోక్ చంద్ర**

**నేటి నుంచి అమలులోకి రానున్న ప్రమాద బీమా పథకం**




**రామకృష్ణాపూర్, జూన్ 11,(ప్రజాజ్యోతి):** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సూచనల మేరకు కార్మిక సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ఇప్పటికే కోటి రూపాయలు ప్రమాద బీమా పథకం అమలు చేస్తుండగా సంక్షేమ ప్రయోజనాన్ని మరింత పెంచుతూ పంజాబ్ నేషనల్ బ్యాంక్ ద్వారా సింగరేణి సంస్థ బుధవారం నాడు కుదుర్చుకున్న కోటి 25 లక్షల రూపాయల ప్రమాద బీమా పథకం ఒక చారిత్రక ఘట్టమని సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు.బుధవారం హైదరాబాద్ లో జరిగిన సమావేశంలో పంజాబ్ నేషనల్ బ్యాంకుతో ఈ ఒప్పందం కుదిరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రమాదవశాత్తు కార్మికులు మృతి చెందినప్పుడు కంపెనీ ఇస్తున్న సహాయం కొంత ఉన్నప్పటికీ వారి కుటుంబాలకు మరింత ఆర్థిక భరోసా కల్పించాలన్న ఉద్దేశంతో బ్యాంకులతో మాట్లాడి ఈ తరహా ప్రమాద బీమా పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే అమలవుతున్న పథకాల వల్ల కార్మికుల కుటుంబాలకు గట్టి ఆర్థిక భరోసా లభించిందని అన్నారు.పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారు కూడా మిగిలిన బ్యాంకుల అన్నిటికన్నా ఎక్కువగా కోటి 25 లక్షల రూపాయల బీమా పథకాన్ని అమలు చేయడానికి ముందుకు రావడం, అలాగే సాధారణ మరణం సంభవించిన వారికి 10 లక్షల రూపాయల టర్మ్ ఇన్సూరెన్స్ ను కూడా పంజాబ్ నేషనల్ బ్యాంక్ అమలు చేయడం ఎంతో సంతోషకరమన్నారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ ద్వారా సింగరేణి పొరుగు సేవల ఉద్యోగుల కోసం 40 లక్షల రూపాయల ప్రమాద బీమా ఒప్పందాన్ని కూడా అమలు చేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యలను పెద్ద ఎత్తున చేపడుతోందని సోలార్ విద్యుత్తు, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఎలక్ట్రిసిటీ తదితర రంగాలలోకి ప్రవేశిస్తుందనీ, ఈ నేపథ్యంలో బ్యాంకులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ ముందుకు పోతుందని పేర్కొన్నారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ సీఈవో అండ్ ఎండీ అశోక్ చంద్ర మాట్లాడుతూ సింగరేణి సంస్థతో తాము కుదుర్చుకున్న ఈ ఒప్పందం ఇతరులకు కూడా ఆదర్శప్రాయమని అన్నారు. ఈ పథకం నేటి నుండి సింగరేణి ఉద్యోగులకు అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ తరహా ఒప్పందాలను ఇతర శాఖలకు కూడా విస్తరించనున్నమని తెలియజేశారు. సింగరేణి వ్యాపార విస్తరణ ప్రాజెక్ట్ లకు తమ తరఫున పూర్తి సహకారం అందిస్తామని, సింగరేణితో కలిసి ముందడుగు వేయడం ఎంతో సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సింగరేణి సంస్థ తరఫున డైరెక్టర్ ఆపరేషన్ ఎల్.వి సూర్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం.సుభాని, జనరల్ మేనేజర్ మార్కెటింగ్ ఎన్.వి.రాజశేఖర్ రావు, పంజాబ్ నేషనల్ బ్యాంక్ హైదరాబాద్ రీజినల్ చీఫ్ జనరల్ మేనేజర్ సునీల్ కుమార్ చుగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## టీబీ రహిత తెలంగాణకు కృషి చేయాలి

**బెల్లంపల్లి, జూన్ 11(ప్రజాజ్యోతి)** ప్రతి ఒక్కరూ టీబీ రహిత తెలంగాణకు కృషి చేయాలని డీవై డీఎంహెచ్ డా. సుధాకర్ నాయక్ బుధవారం అన్నారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బెల్లంపల్లిలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. తేమతో కూడిన దగ్గు, జ్వరం, ఛాతిలో నొప్పి, తెమ్మడలో రక్తం పడటం లాంటి లక్షణాలు ఉన్న 55 మందికి రక్త పరీక్షలు చేసినట్లు చెప్పారు. టీబీ లక్షణాలు ఉంటే ప్రభుత్వం ఉచితంగా మందులు, నగదు సాయం అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ సిబ్బంది పాల్గొన్నారు.



## రైతులకు సబ్సిడీతో జీలుగు విత్తనాల పంపిణీ

**బెల్లంపల్లి, జూన్ 11(ప్రజాజ్యోతి)** మంచిర్యాల జిల్లా: బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూరు ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో రైతులకు బుధవారం రోజున వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 50% సబ్సిడీతో జీలుగు విత్తనాలు రైతులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారిని సుష్మ వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు పాల్గొన్నారు.



## పాఠశాలలో పరిశుభ్రతపై శిక్షణ

**బెల్లంపల్లి, జూన్ 11(ప్రజాజ్యోతి)** మంచిర్యాల జిల్లా: తాండూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ మల్లేష్ ఆధ్వర్యంలో మంగళవారం అన్ని పాఠశాలల హెచ్ఎంలు, శానిటేషన్ వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్యకులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పోషణ ప్రాముఖ్యత, పచ్చదనం, పరిశుభ్రత గురించి రిసార్ట్స్ పర్సన్స్ శ్రీనివాస్, ఉమాదేవి, సంపత్ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాలల హెచ్ఎంలు శ్రీనివాస్, ప్రదీప్, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా పోస్టులు చేయరాదు

**తాండూర్ ఎస్ఐ కిరణ్ కుమార్**



**బెల్లంపల్లి, జూన్ 11(ప్రజాజ్యోతి)** సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం మరియు ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ మాట్లాడుతూ... రాజకీయం గాను, కుల, మత, ప్రాంతీయంగాను ప్రజల భద్రతకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవిగా ఉన్న వాటిని సామాజిక మాధ్యమాలలో షేర్ చేసిన చట్టప్రకారం తీవ్రమైన చర్యలు ఉంటాయని తెలిపారు. సామాజిక మాధ్యమాలు అయి న ఫేస్బుక్ , ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్, వాట్సప్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా, ఒక వర్గానికి కించపరిచే విధంగా ఉన్న, తమకు తెలియని వీడియోలు, ఫోటోలు పోస్టులు చేసిన, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మిన్ నీ బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడుతాయి అని తెలిపారు. సామాజిక మధ్యమాలను మంచి పనులకు తప్ప వేరే రకంగా వినియోగించే వాళ్లపైన ప్రత్యేకంగ నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు..సోషల్ మీడియాలో ఇతరులు పెట్టిన పోస్టులను ఫార్వర్డ్ చేసేవారు గమనించి చేయాలని సూచించారు.



## బీసీ హాస్టల్ కేజీబీవీ పాఠశాలను పరిశీలించిన ఎంపీడీవో రాధ

**లక్ష్మణచాందా, జూన్ 11 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలో గల బీసీ హాస్టల్, కేజీ బీవీ పాఠశాలను బుధవారం రోజున స్థానిక ఎంపీడీవో రాథోడ్ రాదా పరిశీలించారు. ఇందులో భాగంగా తరగతి గదులను, పాఠశాల పరిసరాలను, తాగునీటి వసతులను పరిశీలించి దోమల నివారణ కోసం ఫాగింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. హాస్టల్లో పారిశుద్ధ్య పనులు పగడ్బందీగా నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ అమీర్ ఖాన్, పంచాయతీ సిబ్బంది అక్బర్ తదితరులు ఉన్నారు.

## విద్యా సంవత్సరం ప్రారంభంకి ముందే రెగ్యులర్ జిల్లా విద్యాశాఖ అధికారిని నియమించాలి

**విద్యాశాఖ అధికారిని నియమించకపోతే జిల్లా కలెక్టరేట్ ను ముట్టడిస్తాం**

**డి వై యఫ్ ఐ జిల్లా అధ్యక్షులు గేడం టికనంద్**

**కొమురం భీం జిల్లా ప్రతినిధి జూన్ 11 ప్రజా జ్యోతి** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లో వివిధ ప్రభుత్వ శాఖలలో రెగ్యులర్ అధికారులు లేక అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుంది ముఖ్యంగా జిల్లా విద్యాశాఖ అధికారి ( డీఈవో )మైనార్టీ గురుకుల జిల్లా అధికారి జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి జిల్లా ఉపాధి కల్పనాధికారి జిల్లా క్రీడా అధికారి( డి ఎస్ ఓ )జిల్లా ఇంటర్మీడియట్ అధికారి(డీఈఓ ) ఇలా అనేకంగా జిల్లా పోస్టులు ఖాళీలు ఉన్నాయి అదేవిధంగా మండల విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అందరు కూడా ఇన్చార్జిలతో కొనసాగుతున్నారు దీని ద్వారా జిల్లా యంత్రాంగం ఇంచార్జ్ పాలన ఉండడం ద్వారా ఆ శాఖలలో కావలసిన పనులు జరగడం లేదు ముఖ్యంగా జిల్లా విద్యాశాఖ అధికారి మంచిర్యాల జిల్లా నుంచి ఇన్చార్జిగా విధులు నిర్వహిస్తున్నారు విద్యార్థుల పట్ల పర్యవేక్షణ చేయడానికి అధికారి లేకపోవడంతో విద్యా వ్యవస్థ గాడి తప్పుతుంది ఇంకా కొన్ని శాఖలలో ఇన్చార్జి వ్యవస్థ ఉండడం ద్వారా ఆ ప్రభుత్వ శాఖ కుంట్టుబడిపోతుంది అందుకని జిల్లా ఇన్చార్జి మంత్రి స్పందించి రెగ్యులర్ అధికారులని నియమించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది జిల్లా కలెక్టర్ స్పందించి జిల్లా విద్యాశాఖ అధికారిని (డి ఈ ఓ ) నియమించాలని లేనిపక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులను కలుపుకొని విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వివిధ శాఖల్లో ఇన్చార్జి గా కొనసాగుతున్న అధికారులని వారి యొక్క సొంత శాఖలకు పంపించి రెగ్యులర్ అధికారులని నియమించాలని కోరారు కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గెడం టీకానంద్ డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చాపిడి శ్రావణి దుర్గం నిఖిల్ డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు తిరుపతి తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థుల భవిష్యత్

## బడి బాట పట్టిన టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క




**జైనూర్ జూన్ 11 (ప్రజా జ్యోతి)** కొమురం భీం అసిఫాబాద్ జిల్లా జైనూరు మండల కేంద్రంలోని మార్లవాయి గ్రామంలో నీ ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థుల భవిష్యత్ ఉందని, ప్రైవేట్ పాఠశాలలు వద్దని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క అన్నారు.జైనూర్ మండలం మార్లవాయి గ్రామంలో బుధవారం నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యా యులతో కలిసి పాల్గొన్న సుగుణక్క విద్యార్థులకు పలకలు, చాక్లెట్లు, అరటి పళ్ళు పంపిణీ చేశారు.ఈ సందర్బంగా సుగుణక్క మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన ఉంటుందని, విశాలమైన తరగతి గదులు ఉంటాయని, ఆడుకోవడానికి మైదానాలు, తెలుగు, ఆంగ్లంలోనూ విద్యాబోధన ఉంటుందన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అన్ని హాస్టళ్లలో విద్యార్థులందరికీ కామన్ డైట్ మెనూను అమలు చేస్తుందని,గత ప్రభుత్వ హయాంలో రెసిడెన్షియల్ స్కూళ్లు, కాలేజీలకు వసతి సౌకర్యం, భవన నిర్మాణాలు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంచిందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు షేక్ ముఖిద్,మాజీ సర్పంచ్ కనక ప్రతిభ,మండలం నాయకులు..మండడి లింగు, కనక గంగారాం,ప్రకాష్,అజ్జు లాల, గోపీచంద్,దౌలత్ రావ్, సిదేశ్వర్,ఉపాధ్యాయులు కనక సోనేరావ్,మండడి సోనేరావ్, ఆడ సెడ్మా రావ్, కనక వెంకటేశ్వర్ రావ్, ఆత్రం మాణిక్ రావ్,గ్రామ పటేల్ భగవంత్ రావ్,దేవారి కనక కొద్దు, హైమన్ డార్ఫ్ యూత్ సభ్యులు జూగ్నక్ ధర్మేందర్,అకోష్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులు నకిలీ విత్తనాల పట్ల జాగ్రత్త పడాలి

## ఎస్సై రవికుమార్

**జైనూర్, జూన్ 11(ప్రజా జ్యోతి)** కొమరం భీమ్ అసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల్ కేంద్రంలోని పట్నాపూర్ గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు అనంతరం ఎస్సై రవికుమార్ రైతులకు మాట్లాడుతూ నకిలీ విత్తనాల పట్ల జాగ్రత్తలు పడాలని నకిలీ విత్తనాలు నాటి మోసపోవద్దని, ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నారని తెలిస్తే సమాచారం ఇవ్వాలని జైనూర్ ఎస్సై రవికుమార్ అన్నారు. ఆయన బుధవారం జైనూర్ మండలంలోని పట్నాపూర్ గ్రామంలో పోలీస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. జైనూర్ ఏస్ ఐ రవికుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు నకిలీ విత్తనాలు నాటకుండా జాగ్రత్త పాటించాలని, యువకులు మద్యానికి బానిస అవుతున్నారని యువకులు ఎక్కువగా మద్యానికి చెడు అలవాట్లకు బాని అవుతున్నారని మన జీవితాన్ని మనం పాడు చేసుకోవద్దని యువత మంచి మార్గంలో నడవాలని ఎస్సై అవగాహన కల్పించారు. మీ పిల్లలకు బడికి పంపాలని మంచి విద్య చదివి మంచి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన కోరారు. ఎవరు కూడ అనుమతి లేని గడ్డి మందు వా డవద్దని రైతులకు కోరారు. అనుమతి లేని గడ్డి మందులు విక్రయించిన వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ వైజునాథ్, జగన్నాథ్ రావు, నాయకులు సుదర్శన్,మహేష్, లతిబ్, రఘునాథ్, గ్రామస్తులు పాల్గొన్నారు.




# బస్ భవన్‌ను ముట్టడిస్తాం

**బెల్లంపల్లి, జూన్ 11(ప్రజాజ్యోతి)** ఎం సి పి ఐ యు పార్టీ ఆధ్వర్యంలో పెంచిన బస్ చార్జీలను, బస్ పాసులను, తగ్గించాలని ఆర్డీవో కార్యాలయంలో స్టాటికల్ఆఫీసర్ గురువయ్య, సీనియర్ అసిస్టెంట్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం ఏం సిపిఐయు పార్టీ, ఏఐ ఎఫ్ డి ఎస్ నాయకులు సబ్బని రాజేంద్రప్రసాద్, పసు లేటి వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కల్లబొల్లి మాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్ని మోసం చేయడమే ఎజెండాగా పెట్టుకొని మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు చందంగా ఆర్థిక భారంతో సతమతమవుతున్న సామాన్య ప్రజలపై, విద్యార్థులపై, చార్జీల భారాన్ని మోపుతూ తీవ్ర ఇబ్బందులకు మనోవేదనకు గురి చేస్తున్నదని అరకొర జీతాలతో ఇతర ప్రాంతాలకు వెళ్తూ వస్తు కుటుంబం పోషించుకుంటున్న సామాన్య ప్రజలపై ఈ బస్ చార్జీల భారాన్ని మోపడం అనేది చాలా సిగ్గుచేటు బస్సులలో రద్దీని తగ్గించే విధంగా ప్రయాణికుల సౌకర్యార్థం బస్సులను పెంచే ఆలోచన ప్రభుత్వం చేయాలి కానీ బస్ చార్జీల పెంపు పేరుతో బస్సులలో రద్దీని తగ్గించడం అనేది ప్రభుత్వ అనాలోచిత విధానానికి నిదర్శనం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా, పల్లె పట్టణ మారుమూల ప్రాంతాల నుండి వేలాది మంది విద్యార్థులు బస్సులలో ప్రయాణిస్తూ విద్యను అభ్యసిస్తున్నారని విద్యాలయాలు ప్రారంభం కానున్న తరుణంలో విద్యార్థుల బస్ పాస్ చార్జీలను పెంచడం వల్ల చాలామంది విద్యార్థులు విద్యకు దూరం అయ్యే అవకాశం ఉందని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పట్ల చూపిస్తున్న సవితి తల్లి ప్రేమకు నిదర్శనమని నిజంగా ఈ ప్రభుత్వానికి విద్యార్థుల పట్ల చిత్తశుద్ధి ఉంటే ఉచిత బస్సు పాస్ సౌకర్యాన్ని కల్పించి వారి ఉన్నత విద్యకు సహకరించాలని వెంటనే పెంచిన బస్ చార్జీలను, తగ్గించకపోతే ఎం సి పి ఐ యు పార్టీ ఏఐఫ్డిఎస్ పార్టీల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బస్సు భవన్ ను ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్, సబ్బని రాజశేఖర్ తోగరి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలకు వర్షాలు అడ్డు కాదు

## తుంగపిండి రాజలింగు..



**మందమర్రి , జూన్ 11 ( ప్రజాజ్యోతి):** మందమర్రి పట్టణంలో మంగళవారం రాత్రి తీవ్రమైన గాలి దుమారం వర్షం కారణంగా మార్కెట్ ప్రాంతంలో భారీ వృక్షం కూలిపోయింది. పట్టణంలోనీ ప్రజలు వాహనాలు ఎక్కడి అక్కడ నిలిచిపోవడంతో విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, పట్టణ ఎస్సై రాజశేఖర్ లు గంట వ్యవధిలో ఘటన స్థలానికి చేరుకొని అంతరాయం ఏర్పడిన సమయంలో వాహనాలు మరో మార్గంలో పంపించారు. వెనువెంటనే విద్యుత్ సిబ్బందినీ పిలిపించి తెగిపడిన తీగలను, పడిపోయిన విద్యుత్ స్తంభాలు నెలకూలీన హొర్డింగ్ బోర్డ్ ద్వారా పొంచివున్న ప్రమాదాన్ని గుర్తించి ట్రాన్స్ ఫార్మర్ నుండి విద్యుత్ నిలిపివేయడం జరిగింది. అనంతరం జేసిబి వాహనం ఏర్పాటు చేసి వృక్షన్నీ తొలగించడంతో మార్కెట్ ప్రాంతంలో వాహనాల రాకపోకలు యదవిధిగా కొనసాగాయి. మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు పట్టణ ఎస్సై రాజశేఖర్ లు సుమారు రెండు గంటల పాటు వర్షంలో అక్కడే ఉండి ట్రాఫిక్ క్లియర్ చేయడంతో ప్రజలు వాహనదారుల నుండి ప్రశంసలు పొందారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు పట్టణ ఎస్సై రాజశేఖర్ లు మాట్లాడుతూ విధినిర్వహణలో భాగంగా ప్రజలకు సమస్యలు వచ్చినపుడు పరిష్కారం దిశగా ముందుకు వెళ్ళడం తమ కర్తవ్యం తప్ప మరేమీ లేదని అన్నారు. వర్ష కాలం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సమస్యలు ఏమైనా ఉంటే నేరుగా మున్సిపల్ కార్యాలయంలోకి వచ్చి ఫిర్యాదు చేయాలని తెలిపారు.

# కఠిన చర్యలు ఉంటాయి - ఎస్సై రాజశేఖర్




**మందమర్రి , జూన్ 11 ( ప్రజాజ్యోతి):** మందమర్రి : సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు చేయరాదని పట్టణ ఎస్సై రాజశేఖర్ పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం, సందేశాలు మరియు ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారి పై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ రాజకీయాలు, కుల, మత, ప్రాంతీయం, భాష బేధాల పై ప్రజల భద్రతకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే సందేశాలను సామాజిక మాధ్యమాలలో షేర్ చేసిన చట్టప్రకారం తీవ్రమైన చర్యలు ఉంటాయని తెలిపారు. సామాజిక మాధ్యమాలు అయిన ఫేస్ బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, వాట్సప్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా, ఒక వర్గానికి కించపరిచే విధంగా ఉన్న, తమకు తెలియని వీడియోలు, ఫోటోలు పోస్టులు చేసిన, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మిన్ నీ బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడుతాయి అని తెలిపారు. సామాజిక మధ్యమాలను మంచి పనులకు తప్ప వేరే రకంగా వినియోగించే వాళ్లపైన ప్రత్యేకంగ నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. సోషల్ మీడియాలో ఇతరులు పెట్టిన పోస్టులను ఫార్వర్డ్ చేసేవారు గమనించి చేయాలని సూచించారు.



# జర్నలిస్టుల పిల్లలకు 100 శాతం ఫీజు రాయితీ ఇవ్వాలి

## టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్

**కొమరం భీం ఆసిఫాబాద్జిల్లా జిల్లా జూన్ 11(ప్రజాజ్యోతి)** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో నూటికి నూరు శాతం ఫీజు రాయితీని కల్పించాలని తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం (టియుడబ్ల్యూజే -ఐజేయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ కోరారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి తమ సంఘం పాటుపడుతుందని వివరించారు.ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలు కోసం జర్నలిస్టులు నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. పేద మధ్యతరగతి వర్గాల వారే ఎక్కువమంది జర్నలిస్టులు ఉన్నారని చెప్పారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో వారి పిల్లలకు ఫీజు రాయితీ కల్పించి ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. అంతేకాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను కూడా అర్హులైన వారికి అందించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రైవేటు విద్యాసంస్థల్లో నూటికి నూరు శాతం ఫీజు రాయితీని జర్నలిస్టుల పిల్లలకు కల్పించాలని కోరారు. జర్నలిస్టు పిల్లలకు నూటికి నూరు శాతం రాయితీని అందే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్ , టియుడబ్ల్యూజే నాయకుడు నగరారే తారు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల వాహనాలకు ఫిట్నెస్ సర్టిఫికెట్లు పొందాలి

## జిల్లా రవాణా అధికారి రామ్ చందర్ నాయక్

**కొమురం భీం జిల్లా ప్రతినిధి జూన్ 11 ప్రజా జ్యోతి** విద్యాసంవత్సరం 12వ తేదీ నుండి పాఠశాలలు పున ప్రారంభం అవుతున్న దృష్ట్యా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు తమ వాహనాలకు ఫిట్నెస్ సర్టిఫికెట్లు పొందాలని జిల్లా రవాణా అధికారి రామ్ చందర్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు చెల్లుబాటు అయ్యే ఫిట్నెస్ సర్టిఫికెట్ లేకుండా బస్సును నడపడానికి అనుమతించడం జరగదని ఫిట్నెస్ సర్టిఫికెట్ లేకుండా నడుపుతున్న బస్సులను గుర్తించడానికి ఎన్ఫోర్స్మెంట్ డ్రైవ్ లు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు రవాణా వాహనాలు చెల్లుబాటు అయ్యే పత్రాలు కలిగి ఉండాలని త్రైమాసిక పన్ను చెల్లించి ఉండాలని తెలిపారు. జిల్లాలోని అన్ని నాన్ పేమెంట్ వాహనాల పన్ను చెల్లించి జరిమానాలను నివారించాలని తెలిపారు

# ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అవకతవకలు

**స్వంత కార్యకర్తలను మాత్రమే ఎంపిక**

**ఇండ్లు వస్తాయి అనిఎదురుచూస్తున్న బడుగు బలహీన**

**వర్గాల ప్రజల ఆశలకు గండి కొడుతున్న అధికారులు**

**కాగజ్ నగర్ రూరల్: జూన్11 (ప్రజాజ్యోతి)** కొమురం భీం జిల్లా సిర్పూర్ నియోజకవర్గంలో ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా నడుస్తున్న రాజాకీయాలు ఎనలేని ఇబ్బందులు ఎదుర్కొంటున్న సామాన్య ప్రజలు ఎవరి నాయకత్వంలో వారే వారి అనుచరలకు మరియు వారి కార్యకర్తల కొరకు మాత్రమే ఉపయోగపడే విధంగా పనులు చేస్తున్నారు. సామాన్య పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎటువంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించకుండా అన్ని ఉన్న వారి స్వంత మనుషులకు చెందేలా చేస్తున్నారు. ఇందుకు గాను అధికారులు కూడా న్యాయ పరమైన వారి విధులను మరిచి అర్హులైన పేద వారికి దక్కే పథకాలను సైతం రాజకీయ నాయకులతో మమేకమై వారి అదేశానుసారంగా వారు చెప్పిన వారికే పథకాలను అందించే దిశగా పనిచేయడం చర్చనీయాంశం అవుతుంది. కాబట్టి ఇకనైనా అధికారులు రాజాకీయా నాయకుల పక్షానకాక ప్రజల పక్షాన పనిచేస్తూ న్యాయపరమైన చర్యలతో విధులు నిర్వహిస్తూ అర్హులైన పేద బడుగు బలహీన వర్గాల వారికి మాత్రమే ప్రభుత్వ పథకాలను అందించాలని ప్రజలు వారి ఆశయం వ్యక్తం చేస్తున్నారు.

# బురదమయంగా మారిన రోడ్డు

**ఇబ్బందులు పడుతున్నారు గిరిజన గ్రామాల ప్రజలు**

**ప్రతి రోజూ భయానక కష్టాలతో జీవన ప్రయాణం**

**పట్టించుకోని జిల్లా అధికారులు**



**జైనూర్ జూన్ 11 (ప్రజా జ్యోతి)** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలోని చింతకర్ర తాడిగూడ కిషన్ నాయక్ తండా లోద్దీగూడ గ్రామానికి వెళ్లి ప్రధాన రహదారి బురదమయంగా పెద్ద పెద్ద గుంతల రాళ్లు మారింది ఆదివాసీ గ్రామాలైన అటవీ ప్రాంతంలో నివసించే ఆదివాసులు తమ గ్రామాలకు వెళ్ళాలంటే నరకయాతన అనుభవిస్తున్నామని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కెరామెరి ఘాట్ సెషన్ నుంచి తాడిగూడ చింతకర్ర కిషన్ నాయక్ తండా గ్రామానికి వెళ్ళాలంటే రోడ్డు పూర్తిగా బురదతో నిండిపోయి ఉండటంతో అత్యవసర సమయంలో అంబులెన్స్ వేళ్ళు లేని పరిస్థితి ఉందని నిస్సహాయత వ్యక్తం చేస్తున్నారు వెంటనే అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి కిషన్ నాయక్ తండా గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు

# గిరిజనుల బలోపేతానికి పలు పథకాల అమలు చేయాలి

**మంత్రి సీతక్క వెల్లడి**

**జీవో 49 రద్దు, ఆశ్రమ, స్పోర్ట్స్ ఐటిడి ఎ పాఠశాల అప్గ్రేడ్ చెయ్యాలి**

**గిరిజన అభివృద్ధి పై ప్రత్యేక సమావేశం పలు తీర్మానాలు**



**ఖానాపూర్ జూన్ 11( ప్రజా జ్యోతి)** గిరిజనుల మనోపేతానికి పలు పథకాలను అమలు చేయాలని అటవీ శాఖ 49 జీవో లద్దుతోపాటు ఆశ్రమ స్పోర్ట్స్ ఐటిడిఏ పాఠశాలను అప్ గ్రేట్ చేయాలని గిరిజన ప్రత్యేక సమావేశంలో తీర్మానించారు హైదరాబాద్ లోని మాసబ్ ట్యాంక్ లోని సంక్షేమ భవనంలో జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు సీతక్క, డిప్యూటీ స్పీకర్ రాం చంద్రనాయక్, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, జీసీసీ చైర్మన్ కోట్నక్ తిరుపతిలతో కలసి గిరిజనుల సమస్యపై నిర్వహించిన సమావేశంలో ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించి,తీర్మానాలు చేశారు.అటవీ శాఖ గ్రామ సభల అనుమతులు తీసుకోకుండా తీసుకొచ్చిన జీవో నంబర్ 49 ను రద్దు చేయాలని,ఆశ్రమ, స్పోర్ట్స్ పాఠశాలలను అప్గ్రేడ్, ఐటిడిఎ లను బలోపేతం, బిఈఎడ్ కళాశాలలో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ, రాయి సెంటర్ భవనాల పనులను పూర్తి చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి రాజీవ్ యువ వికాసం పథకం వర్తింప, పోడు భూములకు పట్టాలివ్వాలని, ఫారెస్ట్ అధికారులు అమాయక గిరిజనులలను ఇబ్బందులకు గురి చేయవద్దని, సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అంశాలపై చర్చించి, తీర్మానాలు చేశారు గిరిజనుల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ.... సీఎం రేవంత్ రెడ్డి గిరిజనుల కోసం ప్రత్యేకంగా ఐటిడిఎలకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయించడం, ఇంద్ర సౌర జల వికాసం పథకం కింద విద్యుత్, బోర్లు మంజూరు చేయడం పట్ల మంత్రి సీతక్క, డిప్యూటీ స్పీకర్ రాం చంద్ర నాయక్, ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, జీసీసీ చైర్మన్ కోట్నక్ తిరుపతి, ఎమ్మెల్యేలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ సెక్రటరీ శరత్ , ఎస్టీ ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.






# స్కూల్ భవనాల్లో మున్సిపల్ శాఖచే దోమల మందు పిచికారి

**ఖానాపూర్ జూన్ 11 (ప్రజా జ్యోతి)** గురువారం పాఠశాలల పునర్ ప్రారంభంతో ఖానాపూర్ పట్టణంలో గల ప్రభుత్వ పాఠశాలలో మునిసిపల్ శాఖ ఆధ్వర్యంలో పరిశుద్ధ పనులతో పాటు దోమల మందు పిచికారి చేశారు గత నెల రోజులు సెలవులు కావడం వల్ల పాఠశాల పరిసరాల్లో చెత్తా చెదారం ఏర్పడింది గత వారంగా కొన్ని పాఠశాల భవనాలు తరగతి గదుల్లో రంగులు చున్నాలు వేశారు గురువారం మున్సిపల్ శాఖ మేనేజర్ సురేందర్ ఎస్సై ఫిరోజ్ సూపర్వైజర్ మానాల శంకర్ ఆధ్వర్యంలో దోమల మందు పిచికారి చేశారు




# ప్రశ్నించే పాత్రికేయుల అరెస్టా?

**-స్వేచ్ఛకు సంకెళ్లు**

**-ప్రజలు అధికారం ఇచ్చింది అరెస్టుల కోసమేనా?**

**-జర్నలిస్టుల అక్రమ అరెస్టులను ఆపాలి**

**-ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతుకులకు తావు లేదా!**

**-పనికిరాని వారిగా మార్చడమే ప్రభుత్వాల పరమావిధిగా సాగడమా**

**-పత్రికా స్వేచ్ఛను ఉత్సవ విగ్రహంగా మార్చడమేనా?**

**-ఇంకెన్నాళ్లు ప్రశ్నించే గొంతుకలపై మీ ఉక్కు పాదం**

**-రాజకీయ ప్రతీకారానికి పత్రికలు పాత్రికేయులు బలి**

**-బోథ్, ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ సూది నరేష్**

**బోథ్, జూన్ 11 (ప్రజా జ్యోతి)** బోథ్: ఆంధ్రప్రదేశ్ లో కుట్రపూరితంగా జరుగుతున్న సాక్షి జర్నలిస్టుల అరెస్ట్ లను ప్రభుత్వం వెంటనే ఆపాలని బోథ్ ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ సూది నరేష్ డిమాండ్ చేశారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడారు. సాక్షి జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాస రావుని ఏపీ ప్రభుత్వం అక్రమ అరెసస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. దీన్ని పత్రికా స్వేచ్ఛపై దాడిగా భావిస్తున్నామని తెలిపారు. రాజకీయ కక్షలను జర్నలిస్టుల మీద రుద్ది ఇబ్బందులకు గురిచేయడం సరైనది కాదన్నారు. ఇలాంటి దాడులు పునారవృతమైతే ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో జర్నలిస్టులు బోనగిరి కార్తీక్, మురలీ కృష్ణ, ప్రమోద్ కుమార్, సతీష్, మహేందర్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తులు

**జైనూర్, జూన్ 11(ప్రజా జ్యోతి)** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల లోని భూసి మెట్ట గ్రామం లోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ తక్షశిల తెలిపారు. ఆసక్తిగల ఎస్టీ విద్యార్థులు ఈ నెల 15వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎస్ ఎస్ సి లో పొందిన మార్కుల మెరిట్ ప్రాతిపదికన సీట్ కేటాయించబడుతుందని, ప్రవేశానికి సంబంధిత ఒరిజినల్ ధ్రువపత్రాలను కళాశాలలో సమర్పించాలని ప్రిన్సిపాల్ కోరారు. ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీలో 6, సీట్లు బైపీసీ లో 1. సీటు ఉన్నాయని ప్రిన్సిపాల్ తక్షశీల పేర్కొన్నారు.




# ఖానాపూర్ సిడిపిఓగా నాగలక్ష్మి

**ఖానాపూర్ జూన్ 11 (ప్రజా జ్యోతి )** ఖానాపూర్ సమగ్ర శిశు సంక్షేమ శాఖ సిడిపిఓ గా నాగలక్ష్మి గురువారం బాధ్యతలు స్వీకరించారు ఇక్కడ ఇదివరకు పనిచేసిన సిడిపిఓ సరిత నిర్మల్ డిప్యూటేషన్ పై వెళ్లగా నిర్మల్ సిడిపిఓ నాగలక్ష్మి కి ఖానాపూర్ కు డిప్యూటేషన్ గా పంపించారు



## సిఎంఆర్ డెలివరీ ప్రక్రియ వేగవంతం చేయండి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 11 (ప్రజా జ్యోతి)** కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) డెలివరీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో సిఎంఆర్ డెలివరీ పై అధికారులు, రైస్ మిల్లర్లతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. మిల్లుల వారీగా కేటాయించిన ధాన్యం, ఇప్పటివరకు అప్పగించిన బియ్యం తదితర వివరాలను అధికారులు కలెక్టర్ తెలుసుకున్నారు.సిఎంఆర్ డెలివరీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రతి దశలో ప్రక్రియను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి రోజూ డిప్యూటీ తహసీల్దార్లతో టెలికాన్ఫరెన్స్ ద్వారా డెలివరీ పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు. సిఎంఆర్ డెలివరీలో ఆలస్యం చేస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని సూచించారు. కేటాయించిన అంచనాలను వేగంగా డెలివరీ పూర్తి చేసిన మిల్లర్లకు మున్ముందు అధికంగా ధాన్యం కేటాయిస్తామని తెలిపారు. ఆలస్యం చేస్తున్న మిల్లర్ల ఆస్తులను బ్లాక్ చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్, మేనేజర్ సుధాకర్, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ గోపాల్, రైస్ మిల్లర్స్, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సహకార సంస్థ (జిసి సి)డి ఎంగా సందీప్ కుమార్‌కు అదనపు బాధ్యతలు

**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 11, (ప్రజా జ్యోతి)** గిరిజన సహకార సంస్థ (జి సి సి) ఉట్నూరు డివిజన్ డివిజన ల్ మేనేజర్ (డిఎం) గాఐటిడిఏ ఉట్నూర్ ప్రాజెక్ట్ ఉద్యాన అధి కారి (పీహెచ్ఓ) గుడిమల్ల సం దీప్ కుమార్ నియమితుల య్యారు.గతంలో పని చేసిన వి.ఎల్.ఎన్ ప్రసాద్ దీర్ఘకాలిక సెలవు లో వెళ్లిడం వల్ల తా త్కాలికంగా సందీప్ కుమార్ కు పూర్తి అదనపు బాధ్యతలు అప్పచెప్పారు. పాఠశాలలు, హాస్టల్లు, అంగన్వాడీ కేంద్రాలు త్వరలో తేర్చుకొనున్న నేప థ్యంలో ఉట్నూర్ ప్రాజెక్టు అధి కారి ఖుష్బూ గుప్తా రాష్ట్రస్థా యి ఉన్నతాధికారుల సూచన ల మేరకు సందీప్ కుమార్ ను నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చా రు.తెలంగాణ రాష్ట్రంలోనే జిసి సి ఉట్నూర్ డివిజన్ అతిపెద్ద ది. 6 సొసైటీలు, 6 గోడౌన్లు, 5 అటవీ ఉత్పత్తుల సేకరణ కేం ద్రాలు, 112 నిత్యావసర వస్తు వుల డిపోలు, ఒక సూపర్ బ జార్, తేనె ప్రాసెసింగ్ యూని ట్, సోప్ మేకింగ్ యూనిట్, బాత్ సోప్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్, జిసిసి డిఎం పరిధి లోకి వస్తాయి. దాదాపు గిరిజ న సంక్షేమ శాఖ వసతి గృహా ల్లో ఉన్నటువంటి 50 వేల మంది విద్యార్థినీ, విద్యార్థుల కు అవసర మైనటువంటి నిత్యావసర వస్తువులు, 279 అంగన్వాడీ కేంద్రాలకు గిరి పో షణ పథకం ద్వారా లబ్ధి చేకూ రేలా చేయాల్సిన బాధ్యత జీసీసీది. కాబట్టి ఇంత కీలకమై న పోస్టులో సమర్థవంతమైన అధికారి ని నియమించాలని ప్రాజెక్ట్ ఉద్యాన అధికారి సందీ ప్ కుమార్ ని నియమించినట్లు తెలుస్తుంది.వెంటనే బాధ్యత లు చెప్పట్టిన సందీప్ కుమార్ ని జీసీసీ సిబ్బంది గోవిందరా వు, లింబారావు, సత్యనారా యణ తదితరులు కలిసి అభి నందనలు తెలిపారు.

# తొలకరి జల్లులు కురిసే.. హాలికులు మురిసే





**బోథ్, జూన్ 11 (ప్రజా జ్యోతి)** ఖరీఫ్ కోసం కర్షక కార్మికులు సిద్ధం ఉమ్మడి కుటుంబాల విచ్ఛిన్నం చిన్న కమతాల సమస్య ప్రధానంగా వ్యవసాయ రంగాన్ని పట్టిపీడిస్తున్నది. ఆధునిక టెక్నాలజీకి అవరోధంగా నిలుస్తున్నది. మృగశిర కార్తె పూర్ణిమ పంటల పనులు ప్రారంభం. ఏరువాక.ఎద్దు అరక యాటకుకట్టి గట్టి పప్పు ఆవకాయ కారం సద్ది మూట కట్టుకొని.. భుజాన సంకన తగులేసుకొని.. ఆ పచ్చని ప్రకృతి ఒడిలో జొన్న రొట్టె ఎల్లిపాయ కారం కలుపుకొని పరమాన్నముగా ఆరగిస్తూ అలసి సొలసి గెట్టు పై గమ్మత్తుగా సేద్యంలో సేద తీరుతూ.. భూతల్లిని పచ్చని పంటలతో పందిరిగా పరచాలనే పల్లె పల్లె అన్నదాతలకు అభినందనం.. హాలి కుడా.అన్నం సృష్టించడానికి..సాగుతున్నవ సాహెూ.. అన్నం పెట్టే ఓ అన్నదాత.. నల్లని నేలను సైతం పచ్చని పంటలు అనే అందమైన అలంకరణతో ధరణి మాత దరహాసముతో దన్నుగా నిలిచే.. ఇదిగో చూడండి నేల తల్లి వరసల పాపిటతో పచ్చని పూలకై సిద్ధం.. హాలికుడనే నైపుణ్య ఇంజనీర్.. ఖచ్చితమైన కొలతలు వరసలు . కొట్టండి కొబ్బరికాయలు.. కోళ్లతో కొలిసి మొక్కలకై మొక్కులు. హాలికులు.. అన్నదాతలు అందుకోండి పైవాడి ఆశీర్వాదాలు.ఖరీఫ్.. కర్షక కార్మికుల.. ఇష్ట కష్టం.. 65% గ్రామీణ భారత ప్రజలు వ్యవసాయమే జీవన ప్రధానాధారం. ఈ రంగంపై అనేక రంగాలు ఆధారపడి ఒకదానికొకటి అవినాభావ సంబంధాన్ని కలిగి ఉన్నాయి. భారతదేశ జాతీయ ఆదాయంలో 40 శాతం వ్యవసాయ రంగమే సమకూరుస్తుంది అనడంలో అతిశక్తి లేదేమో. ఇంత ప్రాముఖ్యత ఉన్న రంగం అయినా రుతుపవనాల మీద ఆధారపడి సాగుతున్న సాగు. వర్షాలు సమృద్ధిగా కురిసినప్పుడే రైతు ముఖంలో ముసి ముసి నవ్వులు పంట తీసే క్రమంలో అన్నదాత రెక్కలు ముక్కలు చేసుకుని రాత్రి పగలు అని తేడా లేకుండా నిజమైన కష్టజీవిగా సాగుతున్నాడు. పంటలు పండించే క్రమంలో తాను ఎంతో కష్టపడుతున్న సరియైన గిట్టుబాటు ధరలు లేక విలువిల్లాడుతున్న రైతన్న. ఒకనాడు ఇతర దేశాల నుండి ధాన్యాలను దిగుమతి చేసుకునే స్థాయిలో నుండి నేడు స్వయం సమృద్ధి సాధించిన దేశంగా వెలుగొందుతూ అవే దేశాలకు ఎగుమతి చేసే స్థాయిలో నేను భారతదేశం ఉన్నదంటే అది కర్షక కార్మికుల కష్టం. ఇది చాలా హర్షించదగ్గ విషయం 145 కోట్ల జనాభాకు సరిపడా ధాన్యాన్ని పండిస్తూ ధన రాశులుగా దండిగా ఉన్నాయంటే అది అన్నదాతల గొప్పతనమే. ఇంకా గొప్ప విషయమేమంటే ఆసియా ఖండంలోనే కాకుండా ప్రపంచంలోనే ఇటువంటి వాతావరణ శీతోష్ణస్థితి ని కలిగిన దేశం ఏదైనా ఉన్నదంటే మన భారతదేశమే ఉత్తరాన హిమాలయాలు పెట్టని కోట వలె ఉండి దేశానికి రక్షణనే కాకుండా రుతుపవనాలను సైతం భారతదేశానికి అందించుటలో ఘనమైన పాత్రను వహిస్తున్నాయి. ఇప్పుడిప్పుడే ఆధునిక వ్యవసాయం వైపు గ్రామ గ్రామాలు సైతం ఆధునిక సాంకేతిక ఉపయోగిస్తూ ముందుకు సాగుతున్నాయి. అయినప్పటికీ ఇంకా మనదేశంలో కొన్ని రాష్ట్రాలే వ్యవసాయపరంగా ఆధునిక పోకడలను అందిపుచ్చుకుంటూ హరిత విప్లవంలో దూసుకుపోతున్నాయి. దీనికి అనేక రాజకీయ సామాజిక వాతావరణ కారణాలు. కొన్ని రాష్ట్రాలలోనీ కొన్ని ప్రాంతాలలో పూర్తిస్థాయిలో నీటి వనరులు లేకపోవడం ఒక ఎత్తైతే ప్రభుత్వాలు దక్షిణాది రాష్ట్రాలపై పట్టించుకోకపోవడం మరొక్కత్తైతే చిన్నచూపు చూడడం ఇంకొక ఎత్తు. మన ప్రభుత్వాల ఆలోచనా విధానం పూర్తిస్థాయిలో దేశంలోని అన్ని రాష్ట్రాలలో హరిత విప్లవ అనేది ప్రవేశపెట్టకపోవడం వ్యాపింప చేయకపోవడం కొంతవరకు కొన్ని రాష్ట్రాలు వ్యవసాయ పరంగా వెనుకబాటు తనంకు కారణం కూడా కావచ్చు. ఏదేమైనా కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో వ్యవసాయ రంగానికి మరింతగా ప్రాధాన్యతనిస్తూ హరిత విప్లవం ప్రతి రాష్ట్రంలో పక్కాగా అమలయ్యేలా చూడాలి. మరింతగా స్వయం సమృద్ధి సాధించాలి. ప్రపంచంలో భారతదేశం వ్యవసాయకంగా వెలిగిపోవాలి. జై కిసాన్ జయహెూ అన్నదాత ఈ ప్రపంచం ఉన్నంతవరకు అన్నదాతకు జేజేలు.

**శేక్ అలీ**
**ఎం ఏ బి.ఎడ్ ఓయూ ఇండిపెండెంట్ జర్నలిస్ట్**
**వ్యవసాయ సామాజిక విశ్లేషకుడు**



## వట సావిత్రి వ్రత పూజలు

### మర్రి చెట్టుకు పూజలుచేస్తున్న మహిళ భక్తులు

### సమృద్ధిగా వర్షాలు కురవాలి

### పాడిపంటలు కళకళలాడాలి తల్లి ఆశీర్వదించు

**బజార్హత్నూర్ ప్రజా జ్యోతి జూన్ 11** బజార్హత్నూర్ మండల కేంద్రంలోని దేగామ గ్రామంలో వట సావిత్రి పౌర్ణమి సందర్భంగా మర్రి చెట్టుకు మహిళలు వట సావిత్రి పూజలు నిర్వహించారు. ఉదయం నుండే మహిళలంతా గ్రామంలో ఉన్నటువంటి మర్రిచెట్టు వద్దకు చేరుకొని, చెట్టు చుట్టూరా ప్రదక్షిణాలు చేస్తూ, ధారాలతో బంధనాలు చేశారు. భర్త ,కుటుంబ సభ్యులు సుఖ సంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని,అందరు బాగుండాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు చేశారు వట సావిత్రి మహత్యం గురించి. శ్రావణమాసం తరువాత మహిళలు చేసే అనేక వ్రతాలను స్వంతం చేసుకున్న విశిష్టమైన మాసం జ్యేష్ట మాసం చంద్రమానం ప్రకారం ఈ మాసంలో వచ్చే పౌర్ణమి నాడు చంద్రుడు జ్యేష్ట నక్షత్ర సమీపంలో సంచరిస్తూ ఉండడం వల్ల ఈ మాసానికి జ్యేష్ట మాసం అనే పేరు వచ్చింది ఈ మాసంలో గ్రీష్మ ఋతువు ప్రారంభమవుతుంది ఎన్నో శుభాలను ప్రసాదించే పుణ్యప్రదమైన ఈ మాసంలో కొన్ని నియమాలను విధులను పాటించడం వల్ల అనంతమైన పుణ్య ఫలాలను పొందవచ్చు వైశాఖ మాసం.శ్రీ మహావిష్ణువుకు. కార్తీక మాసం పరమ శివుడికి ఏ విధంగా ప్రియమైనవో అలాగే జ్యేష్ట మాసం త్రిమూర్తులలో సృష్టికర్త అయిన బ్రహ్మ దేవుడికి అత్యంత ప్రతీకారమైనది ఈ నెలలో బ్రహ్మ దేవుడిని పూజించడం వల్ల కష్టాలన్నీ తొలగిపోతాయని శాస్త్రాలు చెబుతున్నాయి. అంటూ మహిళలంతా ఒకరికొకరు వాయినాలు ఇచ్చుకున్నారు .



## ఘనంగా వట సావిత్రి పూజలు

-మర్రి చెట్టుకు మహిళల పూజలు
-సింధు నాగరికత కాలం నుండే చెట్టును పూజించే విధానం
-సమృద్ధిగా వర్షాలు కురవాలి సాగుదారులు మురువాలి
-పాడిపంటలతో కళకళలాడాలి
-అమ్మ తల్లి ఆశీర్వదించు
-వట వ్రత సావిత్రి మహిళా భక్తులు

**బోథ్, జూన్ 11 (ప్రజా జ్యోతి)** సోనాల మండల కేంద్రంలోని శ్రీరామాలయంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా గ్రామంలోని మహిళలు వట సావిత్రి పూజలను నిర్వహించారు. ఉదయం పూట నుండే మహిళలంతా రామాలయంలో ఉన్నటువంటి మర్రిచెట్టు వద్దకు చేరుకొని, చెట్టు చుట్టూరా ప్రదక్షిణాలు చేస్తూ, ధారాలతో బంధనాలు చేశారు. భర్త ,కుటుంబ సభ్యులు సుఖ సంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని,అందరు బాగుండాలని కోరుకుంటూ... ప్రత్యేక పూజలు చేశారు .ఆలయ పూజారమ్మ గారు వట సావిత్రి మహత్యం గురించి కథను చదివి వినిపించారు. అనంతరం మహిళలంతా ఒకరికొకరు వాయినాలు ఇచ్చుకున్నారు .

## తిమ్మాపూర్, సత్తనపల్లిలలో భూభారతి రెవెన్యూ సదస్సులు

**ఖానాపూర్ జూన్ 11 (ప్రజా జ్యోతి)** ఖానాపూర్ పట్టణంలోని తిమ్మాపూర్ కు సంబంధించిన భూభారతి రెవెన్యూ సదస్సు ఆర్ఐటౌన్ నగేష్ సీనియర్ అసిస్టెంట్ సబిత ఇతర సిబ్బందితో మండల తాసిల్దార్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి నాలుగు గంటల వరకు నిర్వహించగా మండలంలోని సత్తెనపల్లి గ్రామపంచాయతీ భవనంలో ఎమ్మార్వో సుజాత సత్తనపల్లి స్పెషల్ ఆఫీసర్ ఎంపిడిఓ సునీత ఆధ్వర్యంలో భూభారతి సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో భూపట్టాలకు చెందిన వివిధ సమస్యలతో పాటు సాదా బైనామా పేర్ల మార్పిడి తప్పుడు పేర్లు నమోదులను తొలగించి పట్టాలివ్వాలని పలువురు రైతులు దరఖాస్తులు చేసుకున్నారు కాగా తిమ్మాపూర్ లో 49 దరఖాస్తులు రాగా సత్తనపల్లి గ్రామంలో 57 దరఖాస్తులు వచ్చినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు



## మంత్రి వివేక్‌ను కలిసిన మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గోలి గంగాధర్

**లక్ష్మణచాంద, జూన్ 11 (ప్రజా జ్యోతి)** ఇటీవల నూతన రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన గడ్డం వివేక్ ను లక్ష్మణ చాంద ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గోలి గంగాధర్ బుధవారం రోజున మంత్రిని హైదరాబాదులోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## భక్తి శ్రద్ధాభక్తులతో వటసావిత్రి వ్రతాలు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూన్11 , ( ప్రజాజ్యోతి).** సనాతన హిందూ సంప్రదాయంలో శ్రావణమాసం తరువాత మహిళలు చేసే అనేక వ్రతాలను స్వంతం చేసుకున్న విశిష్టమైన మాసం 'జ్యేష్టమాసం'. చాంద్రమానం ప్రకారం మూడవ నెల జ్యేష్టమాసం. ఈ మాసంలో వచ్చే పూర్ణిమనాడు చంద్రుడు జ్యేష్టా నక్షత్ర సమీపంలో సంచరిస్తూ ఉండడంవల్ల ఈ మాసానికి జ్యేష్టమాసం అనే పేరు వచ్చింది.ఈ మాసంలో గ్రీష్మ ఋతువు ప్రారంభమవుతుంది. ఎన్నో శుభాలను ప్రసాదించే పుణ్యప్రదమైన ఈ మాసంలో కొన్ని నియమాలను విధులను పాటించడం వల్ల అనంతమైన పుణ్యఫలాలను పొందవచ్చునని పండితుల వాక్కు.అలాంటి జేష్టపౌర్ణమి ఈరోజుననే వటసావిత్రి పౌర్ణమి అని అంటారు. ఈసందర్భంగా శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ అర్చకులు ,శ్రీ వైష్ణవ సంఘ సభ్యులైన శ్రీ మాన్ సేనాపతి ప్రవీణ్ కుమార్ ఆచార్యులు ప్రజాజ్యోతితో మాట్లాడుతూ చెప్పుకోదగ్గ తెలుగుమాసాలలో వైశాఖ మాసం శ్రీమహావిష్ణువుకు, కార్తీకమాసం పరమశివుడికి ఏ విధంగా ప్రియమైనవో అలాగే జ్యేష్టమాసం త్రిమూర్తులలో సృష్టికర్త అయిన బ్రహ్మదేవుడికి అత్యంత ప్రీతికరమైనదని అన్నారు. ఈ మాసంలో బ్రహ్మదేవుడిని పూజించడంవల్ల కష్టాలన్నీ తొలగిపోతాయని శాస్త్రాలు చెప్తూ ఉన్నాయని ఆయన తెలిపారు. అంతే కాకుండా, ఈ మాసంలో ఎండలు అధికంగా ఉంటాయి కాబట్టి వేడి నుంచి ఉపశమనం కలిగించే వస్తువులను బ్రాహ్మణులకు దానం ఇవ్వడంవల్ల అనంతమైన పుణ్యఫలాలు దక్కుతాయని సూచించారు. నీటి కడవనుగానీ, నీటితో నింపిన బిందెనుగానీ ఈ నెలలో వచ్చే పూర్ణిమరోజు లేదా నెలలోని శుక్లపక్షంలో ఏ రోజు అయినా లేదంటే శుక్లపక్ష ఏకాదశినాడుగానీ దానంగా ఇవ్వాలని, అంతే కాకుండా దాహంతో ఉన్నవారికి మంచినీటిని ఇవ్వడంవల్ల త్రిమూర్తుల అనుగ్రహం కలుగుతుందని ఆచార్యులు వివరించారు. అయితే ఈ జ్యేష్టపౌర్ణమి దీనికే వటసావిత్రి పౌర్ణమి అని ఈరోజు స్త్రీలు వటసావిత్రి వ్రతం ఆచరించి సావిత్రి కథను వినాలని ఆయన అన్నారు. సావిత్రి తన భర్త ప్రాణాలను కాపాడుకోవడానికి వట వృక్షం కిందనే యముడిని ఎదుర్కొందని తెలియచేశారు. అందుకే ఈ వ్రతంలో మర్రిచెట్టుకు ప్రత్యేక స్థానం ఉందని. వట వృక్షం దీర్ఘాయుష్షుకు, స్థిరత్వానికి, మరియు త్రిమూర్తుల స్వరూపంగా భావించబడుతుందని ఉద్ఘాటించారు. వట సావిత్రి వ్రతం కేవలం ఒక ఆచారం కాదనీ, అది భార్యాభర్తల బంధానికి, పతివ్రత ధర్మానికి, మరియు అచంచలమైన భక్తికి ప్రతీక అని అన్నారు. సావిత్రి చూపిన ధైర్యం, పట్టుదల, మరియు భర్త పట్ల ఆమెకున్న ప్రేమ ఈ వ్రతానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ వ్రతాన్ని ఆచరించడం ద్వారా స్త్రీలు తమ భర్తలకు దీర్ఘాయుష్షును, కుటుంబానికి సుఖ శాంతులను కోరుకుంటారని అన్నారు. ఈరోజు ప్రతి ఇంట స్త్రీలు వటసావిత్రి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో ఆచరించి వారి భక్తిని చాటుకున్నారు.

# అతివలకు అండదండు ఆదిలాబాద్ షీ టీం

**మహిళలకు, విద్యార్థినిలకు ర క్షణగా షీటీం బృందం విధులు**
**ఎలాంటి అత్యవసర సమయం లోనైనా షీటీం బృందాలను సం ప్రదించండి**
**మే నెలలో 114 గ్రామాల సం దర్శన**
**విస్తృతంగా అవగాహన కార్య క్రమాలు**
**మహిళలు సోషల్ మీడియా వే ధింపులైనా షి టీంలను సంప్ర దించాలి**
**మే నెలలో 13 కౌన్సిలింగ్ లు, 5 ఎఫ్ఐ ఆర్ కేసులు, ఆరు పెట్టి కేసులు నమోదు**
**అత్యవసర సమయంలో షీటీం అదిలాబాద్ 8712659953 నెంబర్ కి సంప్రదించండి**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 11, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా అతివలకు అండదండ షీ టీం బృందం ఉం దని, జిల్లాలో ఎలాంటి అత్య వసర సమయంలోనైనా మహి ళలు విద్యార్థినిలు ఆదిలాబాద్ షీటీం బృందాలను సంప్రదిం చాలని జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ తెలిపారు. కళాశాలలు పాఠశాలలు మొదలవుతున్న సందర్భంలో మహిళలకు వి ద్యార్థినులకు ప్రత్యేకంగా అవ గాహన కార్యక్రమాలు నిర్వ హించి కళాశాల లో పాఠశాల లందు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేకంగా చర్య లు తీసుకోవాలని జిల్లా ఎస్పీ షీ టీం బృందానికి సూచించా రు. ఈ సందర్భంగా ఒక ప్రత్యే క ప్రకటన విడుదల చేస్తూ,ఆది లాబాద్ షీ టీం బృందం గత నెలలో 114 గ్రామాలను సంద ర్శిం చిందని, గ్రామాలలో ప్రజ లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు.అ దేవిధంగా గత నెలలో పట్టణం లో 14 ప్రత్యేక అవగాహన కా ర్యక్రమాలు నిర్వహించి మహి ళల కై జరుగు నేరాల పట్ల మ హిళలు అత్యవసర సమయం లో స్పందించవలసిన విధానం తెలియజేశారు. ముఖ్యంగా గ త నెలలో 13 కౌన్సిలింగ్ లు ని ర్వహించడం జరిగిందని అదేవి ధంగా గత నెలలో 5 ఎఫ్ ఐ ఆ ర్ కేసులు, ఆరు పెట్టి కేసులు నమోదు చేసి మహిళలకు, మ హిళల భద్రతకై కృషి చేస్తుంద ని తెలిపారు. ఎలాంటి సంద ర్భంలోనైనా మహిళలు షీ టీం బృందాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. షీ టీం కై ప్రత్యేకం గా జిల్లాలో నిష్ణాతులైన బృం దాన్ని ఏర్పాటు చేయడం జరి గిందని, వారిని సంప్రదించడా నికి 8712659953 నెంబర్ కి సంప్రదించాలని తెలిపారు. క ళాశాల లో పాఠశాలలలో పని ప్రదేశాల్లో ఎలాంటి వేధింపుల కు గురైన మహిళలు, విద్యార్థి నిలు షీ టీం బృందాలను సంప్ర దించాలని తెలిపారు. మహిళ లు, యువతులు సోషల్ మీ డియాలో కానీ, వాట్సప్ ద్వారా కానీ ఎలాంటి వేధింపు లకు గురైన, ప్రేమ పేరుతో వే ధించిన షీ టీం బృందాలను సంప్రదించవచ్చని తెలిపారు.

## మైనర్ అబ్బాయిని అక్రమంగా నిర్బంధించి, కిడ్నాప్ చేసిన ముగ్గురిపై కేసు

**ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమో దు విచారణ**
**ఎలాంటి సమాచార మైన పోలీ స్ యంత్రాంగానికి తెలియజే యాలి**
**చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపై కఠిన చర్యలు**
**ఆదిలాబాద్ డి ఎస్పి ఎల్ జీవ న్ రెడ్డి**



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 11, (ప్రజా జ్యోతి)** ఓ మైనర్ అబ్బాయి ని అక్రమం గా నిర్బంధించి, కిడ్నాప్ చేసిన ఘటన లో ముగ్గురు పై కేసు నమోదు చేసి నట్లు ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవ న్ రెడ్డి తెలిపారు. ఈ కేసు ఆదిలాబాద్ లోని ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ లో నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు చెప్పారు. ప్రజలు ఎలాంటి సమాచారం అయిన పోలీసు యంత్రాంగం కు తెలియ చేయాలని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. మొదటి కేసు జైనథ్ మండ లంలోని ఒక మైనర్ అమ్మాయి ని ఆదిలాబాద్ కు చెందిన ఒక మైనర్ అబ్బాయి ఫోన్ ద్వారా అమ్మాయికి మెసేజ్ లు పెడు తూ, ప్రేమ పేరుతో వేధిస్తున్న ఘటన లో అబ్బాయి పై జైనథ్ పోలీస్ స్టేషన్ లో పోక్సో కేసు నమోదు అయిందని ఆదిలా బాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. రెండవ కేసు ఆది లాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ లో నమోదు అయింద ని అన్నారు.ఈ ఘటన లో మొ దటి కేసు లో నిందితుడు మైన ర్ అబ్బాయిని ఆదిలాబాద్ పట్టణానికి చెందిన ముగ్గురు వ్యక్తులు రాళ్ల బండి మహేంద ర్, పద్మావార్ రాకేష్, గంద్రత్ నరేందర్ లు ఆ కేసులో నింది తుడైన మైనర్ అబ్బాయిని ఆదిలాబాద్ మున్సిపల్ పార్క్ ద్వారకా నగర్ వద్ద పిలిచి అత ని వద్ద నుండి మొబైల్ ఫోన్ లాక్కొని అతనిని, అక్రమంగా నిర్బంధించి, అమ్మాయిని కా వాలనే వేధిస్తున్నావు అంటూ, లవ్ జిహాద్ చేస్తున్నావు అం టూ అనడం జరిగిందని, అత నికి ఇష్ట వ్యతిరేకంగా వాహనం లో కూర్చోబెట్టి ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్లడం తో బాధితుని ఫిర్యాదు మేరకు ఈ ముగ్గురిపై ఆదిలాబాద్ ఒకటో పట్టణ పో లీస్ స్టేషన్ లో బలవంతపు అ క్రమ నిర్బంధం, కిడ్నాప్, ఫోన్ స్నాచింగ్ సెక్షన్ల కింద కేసు న మోదు చేయ బడ్డాయని ఆది లాబాద్ డిఎస్పీ తెలిపారు. చ ట్టాన్ని ఎవరు చేతుల్లోకి తీసు కోకూడదని, ఎలాంటి సమాచా రమైన పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని, చట్ట వ్యతిరే కంగా, సమాజ వ్యతిరేకంగా జ రిగే వాటిపై జిల్లా పోలీసు యం త్రాంగానికి సమాచారం అందిం చాలని, నేరం చేసే వారిని జిల్లా పోలీసు యంత్రాంగం వదిలిపె ట్టదని ఆదిలాబాద్ డిఎస్పి ఎ ల్ జీవన్ రెడ్డి తెలిపారు. వి ద్యార్థినుల, మహిళల వేధింపు లకు ఆదిలాబాద్ షీటీం బృం దాలని సంప్రదించాలి లేదా అ త్యవసర సమయంలో డయల్ 100 ని వినియోగించు కోవాల ని తెలిపారు. 18 సంవత్సరా లు నిండని మైనర్ అమ్మాయి లకు ప్రేమ పేరుతో వేధింపుల కు గురిచేసినా, సోషల్ మీడి యా లో మెసేజ్ లు చేసి వేధిం చినా వారి పై చట్ట ప్రకారం చ ర్యలు తీసుకో బడతాయని, పోక్సో కేసులు నమోదు చేయ బడతాయని తెలిపారు.

## యజమానిని తన సొంత స్థలంలో రానీయకుండా అడ్డుకుంటూ చంపేస్తామని బెదిరించిన వారిపై కేసు నమోదు

**మావల సీఐ ఎస్ హెచ్ ఓ కె స్వామి**
**స్థానిక విద్యా సంస్థ చైర్మన్ ఫోర్జరీ, ప్రాణాపాయం, ఆస్తిపై బెదిరింపులు**
**తన పేరుపై అబద్ధపు పత్రాల ను, నకిలీ పత్రాలను సృష్టించి ఫోర్జరీ చేశారనే ఇదివరకే కేసు నమోదు**
**పట్టణంలోని డాక్టర్ ప్రకాష్ ఫి ర్యాదు మేరకు వకలాభరణం ఆదినాథ్, జి స్వామి, ఆర్ అ మరేందర్ లపై కేసు నమోదు, విచారణ.**



**ఆదిలాబాద్ బ్యూరో జూన్ 11, (ప్రజా జ్యోతి)** యజమానిని తన సొంత స్థ లంలో నికి రానీయకుండా అ డ్డు కుంటూ, వస్తే చంపేస్తామని బెదిరించిన వారిపై కేసు నమో దు చేసినట్లు మావల సిఐ,ఎస్ ఎచ్ ఓ కే .స్వామి తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి శ్రీ సత్య సాయి విద్యానికేతన్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ డాక్టర్ జి. ప్రకాష్ బుధవారం మావాలా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఇందులో ఆ యన బట్టి సావర్గాం గ్రామం, మావాలా మండలంలో ఉన్న భూమి,పాఠశాల నిర్వహణకు సంబంధించి జరిగిన నకిలీ ప త్రాలు, క్రిమినల్ కుట్ర, తన ప్రా ణం, ఆస్తిపై బెదిరింపు లపై ప లువురిపై ఆరోపణలు చేశారు.డాక్టర్ ప్రకాష్ తెలిపిన మేరకు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జూలై 31, 1999న జారీ చేసిన జీవో నెం. 602 ద్వారా బట్టిసావర్ గావ్ గ్రామం, సర్వే నం. 72లో ని 13.31 గుంటల భూమిని శ్రీ సత్య సాయి విద్యా విహార్ సం స్థకు, విద్యా సంస్థ స్థాపనకోసం అప్పగించిందని పేర్కొన్నారు. అనంతరం ఆ భూమికి తానే హక్కుదారుడిగా మారినట్లు తెలిపారు.ఇద్దరి మధ్య ఒప్పం దం ప్రకారం, దాదాపు 20 సం వత్సరాల క్రితం ఆ భూమిలో 5 ఎకరాల మేరకు శ్రీ సత్య సా యి విద్యా నికేతన్ పాఠశాల ను నిర్మించారు. ఆ పాఠశాలకి మావలా గ్రామ పంచాయతీ ద్వారా డోర్ నంబరు 6-248/1 కేటాయించబడింది.2014 మే లో తన వృత్తిపరమైన బిజీ షె డ్యూల్ కారణంగా, పాఠశాల నిర్వహణ బాధ్యతలను జి. స్వామి అనే వ్యక్తికి అప్పగించా రని తెలిపారు. అయితే, పాఠ శాల ఆదాయంలో 20 శాతం ఇవ్వాలని ఒప్పుకున్నప్పటికీ, జి. స్వామి పాఠశాల ఖర్చులపై సరైన లెక్కలు ఇవ్వలేదని ఆరో పించారు. ఫిర్యాదులో, జి. స్వామి, వి. ఆదినాథ్, ఆర్. అ మరేందర్ అనే వ్యక్తులు న్యా యపరమైన స్టాంప్ పేపర్లపై తన సంతకాలు ఫోర్జరీ (నకిలీ) చేసి అబద్ధపు లీజు డీడ్ త యారు చేశారని పేర్కొన్నారు.2025 మే 2న పాఠశాల ప్రాం గణాన్ని సందర్శించినప్పుడు, డాక్టర్ ప్రకాష్‌ను జి. స్వామి, అతని భార్య, కుమార్తె మమ త, వి. ఆది నాథ్, అతని కు టుంబ సభ్యులు, అలాగే ఆర్. అమరేందర్, ఇతర అనుచరు లు అడ్డగించి గొడవపడి తీవ్రం గా బెదిరించారని ఆరోపించా రు. తనను, తన కుటుంబ స భ్యులను చంపేస్తామని హెచ్చ రించారని అన్నారు. ఈ నేప థ్యంలో, మవాలా పోలీసులు %జతీ. చీశీ. 270/2025, ఖ/ూవష: 126(2), 351(2) తీ/ష 3(5) దీబీ% ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.డాక్టర్ ప్రకాష్ తగిన చట్టపర మైన చర్యలు తీసుకొని తన ప్రాణం,ఆస్తిని రక్షించాలంటూ విజ్ఞప్తి చేశారని మావలా సిఐ కె స్వామి తెలియజేశారు.

# జనహిత అన్నపూర్ణ 343వ సారి అన్నదాన కార్యక్రమం

## కీ.శే. మురుకూరి మొండయ్య జ్ఞాపకార్థం అన్నదానం

**బెల్లంపల్లి, జూన్ 11(ప్రజాజ్యోతి)** జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 343 వ సారి బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021 న ప్రారంబించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ రోజు 343 వ సారి దాత జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాత కీ.శే. మురుకూరి మొండయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు కోడళ్ళు జనహిత సేవా సమితి గౌరవ సలహాదారులు మురుకూరి ధనలక్ష్మి-బాలాజీ దంపతులు, మురుకూరి శ్రీలక్ష్మి-బాలకిషన్ దంపతులు, బాలాజీ చికెన్ సెంటర్, బెల్లంపల్లి గార్లు యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు,



బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమం లో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రాంచెందర్, మాజీ కౌన్సిలర్లు గెల్లి రాజలింగు, బండి ప్రభాకర్, శంకర్ సింగ్, నాయకులు దావ రమేష్ ఇతర నాయకులు దాత జనహిత సేవా సమితి గౌరవ సలహాదారులు మురుకూరి బాలాజీ, జనహిత సభ్యులు, శాశ్వత అన్నదాతలు తదితరులు పాల్గొన్నారు.



# నకిలీ పత్తి విత్తనాలు పట్టివేత

**బెల్లంపల్లి, జూన్ 11(ప్రజాజ్యోతి)** మంచిర్యాల జిల్లాబీ బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బోయపల్లి గ్రామంలో నకిలీ పత్తి విత్తనాలను పట్టుకోవడం జరిగిందని తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు.. ఆయన కథనం ప్రకారం మహారాష్ట్ర గోండు పిప్పిరి నుండి నకిలీ పత్తి విత్తనాలను తీసుకోవస్తుండగా బోయపల్లె గ్రామ సమీపంలో మాసాడి రవీందర్ అనే యువకుడి వద్ద నుండి 18 కేజీల నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. వీటి విలువ 54 వేల వరకు ఉంటుందని నిందితున్ని అరెస్టు చేసి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు .ఈ విత్తనాలను తన వ్యవసాయ భూమిలో వేసేందుకు తీసుకురావడం జరిగిందని నమ్మదగిన సమాచారం మేరకు దాడి చేసి పట్టుకోవడం జరిగిందని ఆయన తెలిపారు .ప్రభుత్వ నిషేధిత నకిలీ పత్తి విత్తనాలు ఎట్టి పరిస్థితుల్లోఅమ్మే రాదని అలాగే వీటిని రైతులు కూడా కొనుగోలు చేసుకోవద్దని ఎక్కడైనా అమ్ముతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే తమకు తెలియజేయాలని వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్సై తెలిపారు. తాండూర్ మండల వ్యవసాయ అధికారిని సుష్మ పర్యవేక్షణలో పంచనామా నిర్వహించడం జరిగిందని ఎస్సై తెలిపారు.



# అమ్మ మాట-అంగన్వాడి బాట

**బెల్లంపల్లి, జూన్ 11(ప్రజాజ్యోతి)** మంచిర్యాల జిల్లాబీ బెల్లంపల్లి పట్టణం అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా బెల్లంపల్లి అశోక్ నగర్ లో లబ్ధిదారులతో సెల్ఫీ విత్ అంగన్వాడి నిర్వహించారు అంగన్వాడి సెంటర్ యొక్క ప్రధాన్యతను తెలియజేసి మూడు సంవత్సరాల పిల్లలందరూ అంగన్వాడి కేంద్రమునకు హాజరయ్యేలా చూడవలసిందిగా స్కూల్ మెటీరియల్ డిస్ప్లే చేశారు ఫ్ల కార్డులతో ర్యాలీ నిర్వహించి పిల్లలందరికీ ఎగ్ బిర్యానీ పెట్టడం జరిగింది ఈ కార్యక్రమానికి సిడిపిఓ స్వరూప సూపర్వైజర్ ప్రసన్న అంగన్వాడీ టీచర్లు స్వరూప భారతి ఆయలు సుజాత రసూల్ మరియు గర్భిణీ స్త్రీలు బాలింతలు లా బోక్తులు పాల్గొన్నారు.



# అంగన్వాడి బడిబాట చిన్నారుల జీవితానికి పూలబాట

**బెల్లంపల్లి, జూన్ 11(ప్రజాజ్యోతి)** మంచిర్యాల జిల్లా బీ తాండూర్ మండలంలోని మాదారం టౌన్షిప్ పరిధిలో ఐసిడిఎస్ సీడీపీఓ స్వరూప మరియు సూపర్వైజర్ రమాదేవి ఆదేశానుసారం అంగన్వాడి సెంటర్ 3 టీచర్ కృష్ణ పల్లి మీనా ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాలలో పోషక విలువల తో కూడిన పౌష్టికాహారం అందించడం జరుగుతుంది అని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో ఆహ్లాదకరంగా ఆటపాటలతో చక్కని విద్యను అందించే అంగన్వాడీ కేంద్రాలలో 2.5 నుండి 5 సం " లోపు పిల్లలకు చేర్పించాలని కోరారు. చిన్నారులకు విద్యతో పాటు పౌష్టికాహారం అందిస్తాం అని తెలిపారు. అలాగే ఈరోజు అంగన్వాడి కేంద్రానికి వచ్చిన చిన్నారులకు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మీనా ,అంగన్వాడీ ,తల్లులు, కిషోర బాలికలు,, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదానం చేసిన కీ.శే.పందిరి సత్యనారాయణ

### కుటుంబానికి అభినందనలు తెలిపిన సదాశయ ఫౌండేషన్, మరియు జనహిత ప్రతినిధులు..



**బెల్లంపల్లి,జూన్ 11(ప్రజాజ్యోతి)** కరీంనగర్ పట్టణంలోని జ్యోతీనగర్ నివాసి సందిరి సత్యనారాయణ (రిటైర్డ్ పి.ఇ.టి) అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రోజున మరణించగా,వారి బంధువు జనహిత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి డోలి సుకుమార్ నేత్రదానంపై అవగాహన కల్పించగా, కుటుంబ సభ్యులు ఒప్పుకోవడంతో ,సదాశయ ఫౌండేషన్ సలహాదారులు దీటి వెంకటస్వామి ఆధ్వర్యంలో,వాసన్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ కిరణ్ సహకారంతో కార్నియాలు సేకరించి సికింద్రాబాద్ ఐ బ్యాంక్ పంపించడం జరిగింది . ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భార్య సందిరి సుజాత, కుమారుడు రాజేంద్ర ప్రసాద్ సహకరించిన సుధీర్, సంతోష్ లకు సదాశయ ఫౌండేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సలహాదారులు తాడూరి కరుణాకర్,జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్,ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ప్రచార కార్యదర్శి వాసు,జనహిత అధ్యక్షులు సతీష్ మరియు కార్యవర్గం అభినందనలు ధన్యవాదాలు తెలపడం జరిగింది.

# పోయిన సెల్ ఫోన్లను అప్పగించిన బెల్లంపల్లి పోలీసులు



**బెల్లంపల్లి, జూన్ 11(ప్రజాజ్యోతి)** బెల్లంపల్లి పట్టణంలో వివిధ ప్రాంతాలకు చెందిన వ్యక్తులు తమ తమ సెల్ ఫోన్లను పోగొట్టుకొని వాటి యొక్క వివరాలను సిఐఆర్ పోర్టల్ ద్వారా ఆన్ లైన్ లో ఫిర్యాదు చేసారు. వారి యొక్క ఫిర్యాదు అందుకున్న వన్ టౌన్ సిఐ దేవయ్య,సిఈఐఆర్ ఆపరేటర్ ఇవి రామకృష్ణ,సిబ్బందిని అప్రమత్తం చేసి సెల్ ఫోన్లను గుర్తించి బుధవారం రోజున బాధితులకు బెల్లంపల్లి ఏసీపీ ద్వారా అప్పగించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతు ఎవరైనా తమ సెల్ ఫోన్ పోగొట్టుకున్నా,దొంగిలించబడినా వెంటనే సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఆ వివరాలు సంబంధిత పోలీస్ స్టేషన్ లో నమోదు అవుతాయని తెలిపారు. సెల్ ఫోన్ వినియోగదారులు తాము సెల్ ఫోన్ కొనుగోలు చేసిన సమయంలో తప్పనిసరిగా సంబంధిత బిల్లులు,ఐఎంఈఐ నెంబర్ లు భద్రపరచాలని తెలిపారు. నేటి సమాజంలో సైబర్ నేరాలు పెరిగిపోతున్నందున సెల్ ఫోన్ ల పట్ల జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని బెల్లంపల్లి ఏసిపి సూచించారు. తమ సెల్ ఫోన్ పోయిందని తెలియజేసిన వెంటనే స్పందించి తమ ఫోన్ ట్రాకింగ్ చేసి అప్పగించిన బెల్లంపల్లి ఏసిపికి,1 టౌన్ సిఐకి,సిబ్బంది కి బాదితులు కృతజ్ఞతలు తెలిపారు.